సైన్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

విజేతలకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేస్తున్న నిర్వాహకులు

భిక్కనూరు, ఆగస్టు 23: జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పీ బాలుర పాఠశాలలో శుక్రవారం సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టులో భిక్కనూరులోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో బూర్ల రుషికేశ్, ద్వితీయ స్థానంలో పైతారి రామ్ చరణ్, తృతీయ స్థానంలో మార్గల వంశీక విజేతలుగా నిలిచారు. విజేతలకు జ్ఞాపికలు, పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్‌వో సిద్ధరాంరెడ్డి, హెచ్ఎం శ్రీనాథ్, ఇన్‌చార్జి హెచ్ఎం సుజాత, నిర్వాహకుడు రాజు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

భిక్కనూరు,ఆగస్టు 23: విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని మానసిక వైద్య నిపుణుడు, డాక్టర్ రమణ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 'మానసిక ఆరోగ్య కార్యక్రమం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు పరీక్షలో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వస్తున్నాయని , సమాజంలో అవహేళనకు గురువుతున్నామని క్షణికావేశానికిలోనై ఆత్మహత్య చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా మానసిక ఆందోళనకు గురైతే వెంటనే 14416 నంబర్‌కు కాల్‌చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. పీహెచ్‌సీ వైద్యురాలు యేమిమా, సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, మంజుల పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

లింగంపేట/నస్రుల్లాబాద్, ఆగస్టు 23: గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో నరేశ్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా మండలంలోని కోమట్‌పల్లి గ్రామంలో పర్యటించారు. మురికి కాలువలో ఆయిల్ బాల్స్ వదిలారు. ఎంపీడీవోవెంట పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు ఉన్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని లింగంపల్లి తండా గ్రామంలో మండల ప్రత్యేకాధికారి దయానంద్, ఎంపీవో సూర్యకాంత్, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, జీపీ కార్యదర్శి ఇంటింటికీ తిరుగుతూ పరిసరాలతోపాటు నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో రిజిస్టర్లను పరిశీలించారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

భర్త, అత్తామామలపై కేసు నమోదు

భిక్కనూరు, ఆగస్టు 23: అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్తతోపాటు అత్తమామలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన సునీతకు సిరిసిల్లా జిల్లా గంభీరావుపేట్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గొడుగు రాజుతో వివాహమైంది. వీరికి ఒక కొడుకు, కూతురు సంతానం. పెండ్లయిన ఏడాది నుంచి అదనపు కట్నం కింద రూ.50వేలు తీసుకురావాలంటూ సునీతను భర్త రాజుతోపాటు మామ ఎల్లయ్య, అత్త మల్లవ్వ, బావ దేవయ్య చిత్రహింసలకు గురిచేశారు. కుల పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీ పెట్టినా, పోలీసుస్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చినా వారి ప్రవర్తనలో మార్పురాలేదు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోండి

- విధుల్లో నిర్లక్ష్యం వహించారని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆగ్రహం
- బిచ్కుంద మండలంలో పర్యటన

కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు అందుతున్న సేవల గురించి తెలుసుకుంటున్న కలెక్టర్

కస్తూర్బా విద్యాలయంలో మొక్క నాటుతున్న కలెక్టర్

బిచ్కుంద, ఆగస్టు 23: విధుల్లో నిర్లక్ష్యం వహించిన బిచ్కుంద కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ .. డీసీహెచ్ఎస్ విజయలక్ష్మిని ఆదేశించారు. బిచ్కుంద మండలంలో ఆయన శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. బిచ్కుంద ఐటీఐ, కస్తూర్బా పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. కస్తూర్బా ఆవరణలో ఆర్డీవో రమేశ్‌రాథోడ్‌తో కలిసి మొక్కను నాటారు. రుణమాఫీ రాని రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఎస్బీఐ అధికారులు బీమా పేరుతో డబ్బులు కట్టించుకుంటున్నారని రైతులు కలెక్టర్‌కు తెలుపగా.. విచారణ చేపట్టాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. బిచ్కుంద ట్యాంక్‌బండ్‌పై పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించి దారికి అడ్డంగా ఉన్న బోర్డును తొలగించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆదేశించారు. ట్యాక్‌బండ్‌పై శుభ్రం చేయించాలని డీఎల్పీవో నాగరాజుకు సూచించారు. ట్యాక్‌బండ్‌పై మద్యం సీసాలు ఉండడంతో స్థానిక పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి స్టాక్ వివరాలు తెలుసుకున్నారు. పట్టుబడిన పీడీఎస్ బియ్యాన్ని వేలం వేయాలని, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తహసీల్దార్ సురేశ్‌కు ఆదేశించారు. అధికారులు స్థానికంగా ఉండాలన్నారు. ఆయనవెంట డీఆర్డీవో చందర్‌నాయక్, డీఈవో రాజు, ఎంపీడీవో గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

'ఎల్ఆర్ఎస్'పై వివరాల సేకరణ

బాన్సువాడ, ఆగస్టు 23 : పట్టణ పరిధిలో వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ఆన్‌లైన్ విధానంపై కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం ఆయన బాన్సువాడకు వచ్చారు. ఎల్ఆర్ఎస్ మొబైల్ అప్లికేషన్ పని తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలు, బఫర్‌జోన్, శిఖం, కెనాల్ బౌండ్రి, కోర్టు కేసు భూములపై అధికారుల నుంచి వివరాలు సేకరించారు. మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రాథోడ్ రమేశ్, తహసీల్దార్ వర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిగా తిరుమల ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ఆత్మ పీడీగా పని చేసినఆయన బదిలీపై కామారెడ్డికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. –కామారెడ్డి, ఆగస్టు 23

సంక్షిప్తంగా..

- **దరఖాస్తుల ఆహ్వానం:** నస్రుల్లాబాద్, ఆగస్టు 23: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మాధవ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలకు సీఈసీలో 20, హెచ్‌ఈసీలో 20 సీట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు.
- **వాహనాల తనిఖీ:** బీబీపేట్, ఆగస్టు 23: మండలంలోని బీబీపేట-జనగామ రోడ్డులో ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శుక్రవారం వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధ్రువ పత్రాలను లేని 40 మంది వాహనదారులకు జరిమానా విధించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎస్సై సూచించారు. సిబ్బంది ఏఎస్సై మధుసూదన్‌రావు, శంకర్, రంజిత్‌గౌడ్, రమేశ్ పాల్గొన్నారు.
- **పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి:** కామారెడ్డి,ఆగస్టు 23 : జిల్లా కేంద్రంలోని జీవదాన్ పాఠశాలను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, అధికారులు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని బాత్రూంలను పరిశీలించారు. అధ్వానంగా ఉండడంతో శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ సుజాత,ఎంఈవో ఎల్లయ్య, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.
- **సైబర్ నేరాలపై అవగాహన:** కామారెడ్డి, ఆగస్టు 23 : జిల్లా కేంద్రంలోని అక్షర పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్‌మోసానికి గురైన బాధితులు వెంటనే టోల్ ఫ్రీ 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. లోన్ అప్లికేషన్‌ను ఎవరూ డౌన్‌లోడ్ చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైం సిబ్బంది సాయిలు, ప్రవీణ్, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **వచ్చే నెలలో బీజేపీ సభ్యత్వ నమోదు:** కామారెడ్డి, ఆగస్టు 23 :వచ్చే నెలలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకుడు అల్జాపూర్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు.
- **చుక్కాపూర్‌లో సామూహిక కుంకుమార్చన:** మాచారెడ్డి,ఆగస్టు 23 : మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల కోసం ఈవో శ్రీధర్‌రావు,ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి లు అన్ని సౌకర్యాలు కల్పించారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

- పాత పింఛను విధానం అమలుచేయాలి
- నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

బాన్సువాడలో ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

బీబీపేట్(దోమకొండ)/ మాచారెడ్డి/నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డి/ గాంధారి/బాన్సువాడ రూరల్,, ఆగస్టు 23: నూతన పెన్షన్ విధానం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓపీఎస్‌ను అమలుచేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం బీబీపేట్, మాచారెడ్డి, నాగిరెడ్డిపేట, గాంధారి, బాన్సువాడ మండల పరిషత్, తహసీల్ కార్యాలయాల సిబ్బందిమధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. సీపీఎస్ పెన్షన్ విధానంతో ఉద్యోగులు మరణించినా, రిటైర్డ్ అయినా ఎలాంటి ప్రయోజనమూ ఉండదన్నారు. వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పాల్వంచ మండలంలోని భవానీపేట పాఠశాలలోని ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.

నేడు జిల్లా స్థాయి యోగాసన పోటీలు

కామారెడ్డి, ఆగస్టు 23 :కామరెడ్డి జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్ఎస్‌వై యోగా కేంద్రంలో శనివారం జిల్లా స్థాయి యోగాసన పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీల్లో 10 నుంచి 55 ఏండ్లలోపు పాల్గొనాలని సూచించారు. ప్రవేశ రుసుము 100 రూపాయలు చెల్లించి 9299996088 ఫోన్ నంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 94400 37948, 9666470472 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

'ఆ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి'

కామారెడ్డి, ఆగస్టు 23 : విద్యా రంగానికి కేటాయించాల్సిన నిధులను ఉపాధ్యాయ సంఘ భవనాలకు కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని బీపీఎం (భారతీయ విద్యార్థి మోర్చా) రాష్ట్ర కార్యదర్శి విఠల్ డిమాండ్ చేశాయి. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే, వాటికి కేటాయించాల్సిన నిధులను ఎమ్మెల్సీ కూర రఘోత్తమరెడ్డి భిక్కనూర్, ఎల్లారెడ్డి, కామారెడ్డి పీఆర్టీయూ భవనాల నిర్మాణ పనులకు రూ.25 లక్షలు మంజూరు చేయడం సిగ్గుచేటన్నారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

జ్వరంతో యువకుడి మృతి!

ఆర్ఎంపీ నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆందోళన

భిక్కనూరు, ఆగస్టు 23: మండల కేంద్రానికి చెందిన పెరుముల స్వామి (34) జ్వరంతో బాధపడుతూ మృతిచెందినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నాలుగురోజులుగా జ్వరంతో బాధపడుతున్న స్వామి..ఆర్ఎంపీతోపాటు స్థానిక ప్రభుత్వ దవాఖానలో చికిత్స తీసుకున్నా తగ్గలేదు. దీంతో ఆయనను గురువారం కామారెడ్డి దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందాడు. ఆర్ఎంపీ నిర్లక్ష్యంతోనే పెరుముల స్వామి మృతి చెందాడని ఆరోపిస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మృతుడి బంధువులు శుక్రవారం పాత జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని వారిని సముదాయించారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు.

రామాలయంలో హరినామ సప్తాహం

నస్రుల్లాబాద్, ఆగస్టు 23: బీర్కూర్‌లోని రామాలయంలో శుక్రవారం హరినామ సప్తాహం ప్రారంభించారు. ఏడు రోజుల పాటు ఆలయంలో భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వార్కారీలు తెలిపారు.

నెల రోజులుగా పోస్టాఫీసుకు తాళం

ఇబ్బంది ఎదుర్కొంటున్న పోసానిపేట్ గ్రామస్తులు

పోసానిపేట్‌లో తాళం ఉన్న పోస్టాఫీస్

రామారెడ్డి, ఆగస్టు 23: మండలంలోని పోసానిపేట్ గ్రామంలో ఉన్న పోస్టాఫీసుకు నెల రోజులుగా తాళం వేసి ఉంటున్నది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ పోస్ట్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న సంపత్ వ్యక్తిగత కారణాలతో నెల రోజులుగా పోస్టాఫీసును తెరవడం లేదని గ్రామస్తులు తెలిపారు. దీంతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోయారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పోస్టాఫీసు తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై రామారెడ్డి ఎస్సీఎం గణేశ్‌కుమార్‌ను వివరణ కోరగా.. ఉప్పల్‌వాయి పోస్ట్‌మన్‌కు పోసానిపేట్ పోస్ట్‌మన్‌గా తాత్కాలిక బాధ్యతలను అప్పగిస్తామని తెలిపారు. ఆయన శనివారం నుంచి అందుబాటులో ఉంటారని చెప్పారు. పోసానిపేట్ పోస్టాఫీస్‌లో ఉన్నతాధికారులు త్వరలో తనిఖీలు చేపడుతారని తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

డీఎల్పీవో సురేందర్

నాగిరెడ్డిపేట, ఆగస్టు 23: ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని డీఎల్పీవో సురేందర్ అన్నారు. మండలంలోని మాసన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా సమాఖ్య సభ్యులతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ.. పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఇండ్ల ఎదుట క్యాన్లు, బ్యారిళ్లలో నీళ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరుపట్టికను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి సుభాష్ రెడ్డి, కారోబార్ నర్సింహులు, మహిళా సమాఖ్య సభ్యులు, ఆశ వర్కర్లు ఉన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం..

ఎల్లారెడ్డి, ఆగస్టు 23: మండలంలోని సబ్దల్‌పూర్ గ్రామ పాఠశాలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులు, చిన్నారులతో మాట్లాడారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. ఎంపీవో ప్రకాశ్ ఉన్నారు.

మాసన్‌పల్లిలో మహిళా సమాఖ్య సభ్యులతో మాట్లాడుతున్న డీఎల్పీవో సురేందర్

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న ఎస్సై ఆంజనేయులు

గాంధారి, ఆగస్టు 23: గాంధారి ప్రభుత్వ దవాఖానలో మూడు రోజుల క్రితం చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన శుక్రవారం వెల్లడించారు. ఈనెల 20వ తేదీన రాత్రి ఓ వ్యక్తి దవాఖానలోనికి చొరబడి ఒక కంప్యూటర్, సీపీయూ, రెండు యూపీఎస్‌లు, ఒక ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లాడు. దవాఖాన సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా మండలంలోని గుర్జాల్ గ్రామానికి చెందిన పాత నేరస్తుడు గణేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో అతడు నేరాన్ని అంగీకరించినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడి నుంచి చోరీ చేసిన సొత్తును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

శుభ్రతతోనే వ్యాధులు దూరం

మద్దికుంటలో విద్యార్థులతో మాట్లాడుతున్న రామారెడ్డి మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్

రామారెడ్డి, ఆగస్టు 23: శుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ రాజేశ్వర్ అన్నారు. మండలంలోని మద్దికుంట గ్రామాన్ని ఎంపీడీవో తిరుపతిరెడ్డితో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రధాన రహదారి, డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శుభ్రతతోపాటు, పారిశుద్ధ్య లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులు రావన్నారు. అనంతరం బుగ్గరామలింగేశ్వర స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పూజారి అధికారులకు శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఏపీవో ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అరవింద్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి..

లింగంపేట, ఆగస్టు23: విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. శుక్రవారం ఆయన కోమట్‌పల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులు నిత్యం పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట ఏఎస్సైకి సన్మానం

ఏఎస్సై లచ్చురాంనాయక్‌ను సన్మానిస్తున్న ఎస్సై, సిబ్బంది

నాగిరెడ్డిపేట, ఆగస్టు 23: నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న లచ్చురాంనాయక్‌ను ఎస్సై మల్లారెడ్డి, సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. లచ్చురానాయక్ నాలుగేండ్లపాటు నాగిరెడ్డిపేటలో విధులు నిర్వహించి రామారెడ్డికి బదిలీ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, డి.శ్రీనివాస్, వినోద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
కామారెడ్డి శాఖ (02151)
ఇం.నెం. 1-10-66 & 67,
సిరిసిల్ల రోడ్, కామారెడ్డి-503 111.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) {రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెడక్ శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 12,03,654.07 (పన్నెండు లక్షల మూడు వేల ఆరు వందల యాభై నాలుగు రూపాయల ఏడు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ + ఇతర చార్జీలతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా **1. దరఖాస్తుదారు: శ్రీ మసు లక్ష్మి, భర్త: ఎం.నరసయ్య,** ఇం.నెం. 3-105, ఉగ్రవాయి గ్రామం, కామారెడ్డి, తెలంగాణ-503 111. **2. కో-అప్లికెంట్: శ్రీ మసు శ్రీనివాస్, తండ్రి: ఎం.నరసయ్య,** ఇం.నెం. 3-105, ఉగ్రవాయి గ్రామం, కామారెడ్డి, తెలంగాణ-503 111. **3. కో-అప్లిగెంట్: శ్రీ వడ్ల నరేష్, తండ్రి: వడ్ల నారాయణ,** ఇం.నెం. 2-75, ఉగ్రవాయి గ్రామం, కామారెడ్డి, తెలంగాణ-503 111 వారిని కోరుతూ **23-05-2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.

రుణగ్రహీతలు మరియు హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **21 ఆగస్టు, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 12,03,654.07 (పన్నెండు లక్షల మూడు వేల ఆరు వందల యాభై నాలుగు రూపాయల ఏడు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ + ఇతర చార్జీలతో కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కామారెడ్డి శాఖ** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

G.P.ఉగ్రవాయి & M.P. & రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా కామారెడ్డి ZP & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ పరిధిలో ఉగ్రవాయి గ్రామం, కామారెడ్డి మండలం మరియు జిల్లా వద్దగల, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 1647.0 చ.అ. + మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 1647 చ.అ. (మొత్తం ప్లింత్ ఏరియా 3294.00 చ.అ.), 2923.0 చ.అ. (324.77 చ.గజాలు) లేదా 271